భారతీయ జనతా పార్టీ - తెలంగాణ
BHARATIYA JANATA PARTY
Telangana
www.bjptelangana.org

Dr. Shyamaprasad Mukherjee Bhavan
Opp: Exhibition Grounds
Nampally, Hyderabad -500 001.
✆: 040-24653311, 24653535
Fax: 040-24653929
e mail:**bjptgonline@gmail.com**

**డా॥ కె. లక్ష్మణ్, MLA, *బిజెపి రాష్ట్ర అధ్యక్షులు***

**30.06.2017 నాడు హైదరాబాద్‌లో విడుదల చేసిన**

# ప్రకటన

ప్రముఖ విద్యావేత్త, కేశవ మెమోరియల్ విద్యాసంస్థల ట్రస్ట్ కార్యదర్శి శ్రీ తుమ్మలపల్లి హరిహర శర్మగారు అనారోగ్యంతో మరణించారన్న వార్త దిగ్భ్రాంతి కలిగించింది. వారు ఎంతోమంది జాతీయవాదులను, దేశభక్తులను తయారు చేశారు. తెలుగు రాష్ట్రాలలో జర్నలిస్టులను తయారు చేయడానికి 'రచన జర్నలిజం కళాశాల'ను ఏర్పాటు చేయడంలో వారి కృషి ఎనలేనిది.

శ్రీ హరిహర శర్మ గారు బాల్యంలో ఆర్.ఎస్.ఎస్.లో చేరారు. జాతీయవాదాన్ని పెంపొందించడంలో వారి పాత్ర ఎనలేనిది. అఖిల భారత విద్యార్థి పరిషత్‌లో రాష్ట్ర అధ్యక్షుని నుంచి జాతీయ ఉపాధ్యక్షులుగా పనిచేశారు. అనేక పత్రికలకు సంపాదకులుగా, విజయనగర్ కాలేజ్ ఆఫ్ కామర్స్‌కు ప్రిన్సిపల్‌గా సుదీర్ఘకాలం పనిచేశారు. సిద్ధాంతం కోసం ఎలాంటి స్వార్థం లేకుండా తన చివరి క్షణం వరకు పనిచేశారు. వారి మరణం జాతీయ వాదులకు, విద్యార్థి లోకానికి, పత్రికా లోకానికి తీరనిలోటు.

శ్రీ హరిహర శర్మ గారి మరణం పట్ల వారి కుటుంబ సభ్యులకు సంతాపం, ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాము.

**కార్యాలయ కార్యదర్శి**